కదా! మంచిది. ఈరోజు మొదటి గ్రూప్ యొక్క చివరి రోజు. సమస్యలన్నీ సమాప్తి అయిపోయాయి ఇక టోలీ తినటం మరియు తినిపించటం మిగిలింది. ఇక ఏమి ఉంది? ఇప్పుడు ఇతరులను ఇలా తయారుచేయాలి. సేవ అయితే చేయాలి కదా! కనుక నిర్విఘ్న సేవాధారిగా అవ్వండి.

సదా బాబా సమానంగా అవ్వాలనే ఉత్సాహ.ఉల్లాసాలతో ఎగిరేవారికి, సదా స్వయాన్ని పరిశీలించుకుని పరివర్తన చేసుకుని సంపూర్ణంగా అయ్యేవారికి, సదా సంకల్పం, మాట మరియు కర్మ మూడింటినీ శ్రేష్టంగా చేసుకునేవారికి, సదా స్వచ్ఛత ద్వారా శ్రేష్టతను ధారణ చేసేవారికి, ఇలా తీవ్రవేగంతో ఎగిరే విశేషాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## హోలీ ఏవిధంగా జరుపుకోవాలి లేదా సదాకాలిక పరివర్తన ఏవిధంగా వస్తుంది? 3-3-88

రెండు రకాలైన మహారథి పిల్లలకు సదాకాలిక పరివర్తన అవ్వకపోవటానికి కారణాలు మరియు నివారణ యొక్క యుక్తులు చెప్తూ ఉన్నతమైన, పవిత్రమైన శివబాబా మాట్లాడుతున్నారు

ఈరోజు సర్వుల భాగ్యవిధాత బాబా తన హోలీహంసలతో జ్ఞానరత్నాల హోలీ జరుపుకునేటందుకు వచ్చారు. జరుపుకోవటం అంటే కలుసుకోవటం. బాప్‌దాదా ప్రతి ఒక అతి స్నేహి, సహజయోగి, బాబా యొక్క కార్యంలో సదా సహయోగి, సదా పావనవృత్తితో, పావన దృష్టితో సృష్టిని పరివర్తన చేసే పవిత్ర పిల్లలను చూసి సదా హర్షిస్తున్నారు. ఈరోజుల్లో ప్రసిద్ధమైన మహాత్మలు కూడా పావనంగా అవుతారు కానీ శ్రేష్టాత్మలైన మీరు అతి పావనంగా అవుతున్నారు అంటే సంకల్పమాత్రంగా, స్వప్నమాత్రంగా కూడా అపవిత్రత అనేది వృత్తిని, దృష్టిని పావన స్థితి నుండి క్రిందికి తీసుకురాలేదు. ప్రతి సంకల్పం అంటే స్మృతి పావనంగా ఉన్న కారణంగా వృత్తి, దృష్టి స్వతహాగానే పావనం అవుతాయి. కేవలం మీరు పావనంగా అవ్వటమే కాదు కానీ ప్రకృతిని కూడా పావనంగా చేస్తున్నారు. ఇలా ప్రకృతిని పావనంగా చేస్తున్న కారణంగానే భవిష్యత్తులో అనేక జన్మలు శరీరం కూడ పావనమైనది లభిస్తుంది. ఇలా హోలీహంసలుగా లేదా సదా పావన సంకల్పధారి శ్రేష్టాత్మలుగా అవుతున్నారు. ఉన్నతోన్నతమైన బాబా ప్రతి విషయంలో శ్రేష్టజీవితం కలవారిగా తయారుచస్తున్నారు. మీ పవిత్రత కూడా ఉన్నతోన్నమైన పవిత్రత, సాధారణమైనది కాదు. సాధారణ పవిత్రాత్మలు, మహాన్ పవిత్రాత్మలైన మీ ముందు మీ పవిత్రత చాలా శ్రేష్టమైనది అని అంగీకరించి మనస్సుతో నమస్కరిస్తారు. ఈరోజుల్లో గృహస్థీలు తమని తాము అపవిత్రంగా భావిస్తున్న కారణంగా ఆ పవిత్రాత్మలను గొప్పవారిగా భావించి వారికి తల వంచుతారు కానీ ఆ మహానాత్మలుగా పిలవబడేవారు శ్రేష్టపావనాత్మలైన మీ ముందు మీ పవిత్రత మరియు మా పవిత్రతలో చాలా తేడా ఉంది అని అంగీకరిస్తారు.

ఈ హోలీ ఉత్సవం పావనాత్మలైన మీరు పావనంగా అయిన విధికి స్మృతిచిహ్నం. ఎందుకంటే నెంబర్‌వారీ పావనాత్మలైన మీరు స్మృతి యొక్క సంలగ్నత అనే అగ్ని ద్వారా సదాకాలికంగా అపవిత్రతను కాల్చేస్తున్నారు. అందువలనే మొదట కాల్చే (కామదహనం) హోలీ

Created by Universal Document Converter

జరుపుతారు, తర్వాత రంగుల హోలీ మరియు ఆ తర్వాత మంగళ కలయిక ఉంటుంది. కాల్చటం అంటే నామరూపాలు సమాప్తి చేయటం. దేనినైనా నామరూపాలు లేకుండా సమాప్తి చేయాలంటే ఏమి చేస్తారు? కాల్చేస్తారు. అందువలనే రావణుడిని కూడా చంపిన తర్వాత కాల్చేస్తారు. ఇది ఆత్మలైన మీ యొక్క స్మృతిచిహ్నం. అపవిత్రతను కాల్చేసారు అంటే పావనంగా (హోలీ) అయిపోయారు. బాప్‌దాదా సదా చెప్తూ ఉంటారు బ్రాహ్మణులు హోలీ జరుపుకోవటం అంటే హోలీ గా అంటే పవిత్రంగా అవ్వటం. కనుక పరిశీలించుకోండి, అపవిత్రతను కేవలం చంపానా లేదా కాల్చానా? అని. చనిపోయినవారు మరలా బ్రతుకవచ్చు. ఎక్కడోక్కడ శ్వాస మిగిలి ఉండవచ్చు. . కానీ కాల్చటం అంటే నామరూపాలను సమాప్తి చేయటం. కనుక ఎక్కడి వరకు చేరుకున్నాము అని స్వయాన్ని పరిశీలించుకోవలసి ఉంటు ంది. అపవిత్రత యొక్క శ్వాస స్వప్నంలో అయని మిగిలి ఉండి అది మరలా బ్రతకకూడదు. అటువంటి వారినే శ్రేష్టపావనాత్మ అని అంటారు. సంకల్పం ద్వారా స్వప్నాలు కూడా పరివర్తన అవుతాయి.

ఈరోజు వతనంలో బాప్‌దాదా సమయానుసారం పిల్లలు సంకల్పం ద్వారా లేదా వ్రాయటం ద్వారా చేసిన ప్రతిజ్ఞలు చూస్తున్నారు. స్థితిలో మహారథి అయినా, సేవలో మహారథి అయినా - ఇద్దరు సమయానుసారం చాలా మంచి మంచి ప్రతిజ్ఞలు చేసారు. మహారథీలు కూడా రెండు రకాలు. 1. తమ వరదానము లేదా వారసత్వం యొక్క ప్రాప్తి, పురుషార్ధం ఆధారంగా మహారథి 2.ఏదోక సేవ యొక్క విశేషత ఆధారంతో మహారథి.ఇద్దరినీ మహారథులు అని అంటారు కానీ స్థితి అధారంతో మహారథి అనబడే మొదటి నెంబర్ వారు సదా మనస్సుతో అతీంద్రియసుఖం యొక్క , సంతుష్టత యొక్క, సర్వుల మనస్సు యొక్క స్నేహం యొక్క ప్రాప్తిస్వరూపం యొక్క ఊయలలో ఊగుతూ ఉంటారు. మరియు రెండవవారు, సేవ యొక్క విశేషత ఆధారంగా మహారథి అయినవారు తనువుతో అంటే బాహ్య సేవ యొక్క విశేషత యొక్క ఫల స్వరూపంగా సంతుష్టత కనిపిస్తారు.. సేవ యొక్క విశేషత అధారంగా, సేవ ఆధారంగా మనస్సు యొక్క సంతుష్టత. సేవ యొక్క విశేషత కారణంగా సర్వులకు స్నేహిగా కూడా అవుతారు కానీ మనస్సుతో లేదా హృదయంతో సదా ఉండరు. ఒకొక్కసారి బాహ్యంగా ఉంటారు, ఒకొక్కసారి హృదయంతో ఉంటారు కానీ సేవ యొక్క విశేషత మహారథిగా చేసేస్తుంది. మహారథుల జాబితాలోనే లెక్కించబడతారు.

ఈరోజు బాప్‌దాదా మహారథి మరియు పురుషార్ధి - ఇద్దరి ప్రతిజ్ఞలు చూస్తున్నారు. ఇప్పుడిప్పుడే దగ్గరలో చాలా ప్రతిజ్ఞలు చేసారు. ఏమి చూసారు? ప్రతిజ్ఞ ద్వారా లాభమైతే ఉంటుంది ఎందుకంటే ధృఢసంకల్పానికి ఫలంగా ధ్యాస ఉంటుంది. మాటిమాటికి ప్రతిజ్ఞ యొక్క స్మృతి సమర్ధతను ఇప్పిస్తుంది. దీని కారణంగా ఎంతోకొంత పరివర్తన కూడా అవుతారు. కానీ బీజం అణిగి ఉంటుంది. అందువలన ఎప్పుడైతే సమయం లేదా సమస్య వస్తుందో ఆ సమస్య లేదా కారణమనే నీరు పడగానే అణిగి ఉన్న బీజం నుండి మరలా ఆకులు రావటం ప్రారంభం అవుతాయి. సదాకాలికంగా సమాప్తి అవ్వదు. బాప్‌దాదా చూస్తున్నారు, కాల్చే హోలీ ఎవరు జరుపుకున్నారు? అని. ఎప్పుడైతే బీజాన్ని కాల్చేస్తారో కాల్చేసిన బీజం మరలా ఫలాన్ని ఇవ్వదు. స్వయం పట్ల లేదా ఇతరుల పట్ల ఏదైతే ఇప్పటి వరకు జరిగిందో అది జరిగిపోయిందేదో జరిగిపోయింది అని భావించి అన్నింటినీ సమాప్తి చేసుకుని పరివర్తన అవుతాము అని అందరు ప్రతిజ్ఞ చేసారు. అందరు ప్రతిజ్ఞ చేసారు కదా! ఆత్మిక సంభాషణలో కూడా అందరు ప్రతిజ్ఞ

Created by Universal Document Converter

చేసారు కదా! ప్రతి ఒక్కరి రికార్డ్ బాప్‌దాదా దగ్గర ఉంది. చాలా మంచిగా ప్రతిజ్ఞలు చేస్తున్నారు. కొందరు పాటలు, కవితల ద్వారా, కొందరు చిత్రాల ద్వారా చేస్తున్నారు.

బాప్‌దాదా చూస్తున్నారు, పరివర్తన అనేది ఎంతగా కోరుకుంటున్నారో అంతగా ఎందుకు అవ్వటంలేదు?కారణం ఏమిటి, సదాకాలికంగా ఎందుకు సమాప్తి అవ్వటంలేదు? ఏమి చూసారు? స్వయం పట్ల మరియు ఇతరుల పట్ల సంకల్పమైతే చేస్తున్నారు, ఈ బలహీనత మరలా రానివ్వము అని మరియు ఇతరుల పట్ల ఏ ఆత్మ పట్ల అయినా సంస్కారాల కారణంగా లేదా కర్మలఖాతా పూర్తి అవుతున్న కారణంగా సంకల్పంలో,మాటలో లేదా కర్మలో సంస్కారాల గొడవ వచ్చినా దానిని పరివర్తన చేస్తాము అని. కానీ సమయానికి మరలా ఎందుకు రిపీట్ అవుతుంది? దానికి కారణం ఏమిటి?మొదటి నుండి ఈ ఆత్మ యొక్క ఈ సంస్కారం ఇది అని తెలుసుకుని స్వయాన్ని రక్షించుకుని ఆ ఆత్మపై కూడా శుభభావన, శుభకామన పెట్టుకుంటాము అని అనుకుంటున్నారు కానీ ఇతరుల బలహీనతను చూసే, వినే లేదా గ్రహించే అలవాటు స్వతహాగా మరియు చాలా కాలం అలవాటు అయిపోయిన కారణంగా ఇది చూడకూడదు అని మీరు అనుకుంటున్నారు ఒకవేళ మీరు ఆవిధంగా బలహీనత చూడకపోతే చాలా మంచిది కానీ ఆ బలహీనతలకు బదులు వాటి స్థానంలో ఏమి చూడాలో, ఆ ఆత్మ నుండి ఏమి గ్రహించాలో దానిపై ధ్యాస పెట్టటంలేదు. మీరు ఇలా చేయకూడదు అనేది స్మృతి ఉంటుంది కానీ ఆ ఆత్మల కొరకు ఏమి చేయాలి, ఆలోచించాలి, చూడాలి అనే విషయాలు సహజ ధ్యాసలో ఉండటంలేదు.ఏదైనా స్థానం ఖాళీగా ఉంటే దానిని మంచిగా ఉపయోగించకపోతే ఆ ఖాళీ స్థానంలో చెత్త లేదా దోమలు మొదలైనవి స్వతహాగానే వచ్చేస్తాయి. ఎందుకంటే వాయుమండలంలో మట్టి, మురికి, దోమలు ఇవే ఉన్నాయి కనుక అవి కొద్దికొద్దిగా చేరి పెరిగిపోతాయి. ఆ స్థానం నిండాలి కదా! అలాగే ఎప్పుడైతే ఆత్మల సంపర్కంలోకి వస్తున్నారో, అప్పుడుమొదట సహజ పరివర్తన యొక్క శ్రేష్టసంకల్పం యొక్క స్వరూపం స్మృతిలో రావాలి. ఎందుకంటే జ్ఞానసాగరులే కదా! తెలుసుకదా! అందరి గుణాలు, కర్తవ్యం, సంస్కారం, సేవ, స్వభావాల పరివర్తన యొక్క శుభసంస్కారాలతో స్థానం సదా నిండుగా ఉంటే అశుద్ధత అనేది స్వతహాగానే సమాప్తి అయిపోతుంది.

చెప్పాను కదా, కొంతమంది పిల్లలు స్మృతిలో కూర్చున్నప్పుడు లేదా బ్రాహ్మణజీవితంలో నడుస్తూ, తిరుగుతూ స్మృతి యొక్క అభ్యాసం చేస్తున్నారు కానీ స్మృతిలో శాంతి యొక్క అనుభవం చేసుకుంటున్నారు కానీ సంతోషం యొక్క అనుభవం చేసుకోవటం లేదు. కేవలం శాంతి యొక్క అనుభూతి అప్పుడప్పుడు తల బరువు చేసేస్తుంది మరియు అప్పుడప్పుడు నిద్రలోకి తీసుకువెళ్ళిపోతుంది. శాంతి స్థితితో పాటు సంతోషం ఉండటంలేదు. ఎక్కడ సంతోషం ఉండదో అక్కడ ఉత్సాహ,ఉల్లాసాలు ఉండటంలేదు మరియు యోగం చేస్తున్నా కూడా స్వయంతో సంతుష్టంగా ఉండటంలేదు, అలసిపోతున్నారు. సదా ఆలోచించే మూడ్‌లోనే ఉంటూ ఆలోచిస్తూనే ఉంటున్నారు. సంతోషం ఎందుకు రావటంలేదు దీనికి కూడా కారణం ఉంది. నేను ఆత్మను, బిందువుని, జ్యోతిస్వరూపాన్ని , బాబా కూడా అంతే కేవలం ఇదే ఆలోచిస్తున్నారు. కానీ ఎటువంటి ఆత్మను? నా ఆత్మ యొక్క విశేషత ఏమిటి? నేను కోటానుకోట్ల భాగ్యవాన్ ఆత్మను, నేను ఆదిరచన ఆత్మను, నేను బాబా యొక్క హృదయసింహాసనాధికారి ఆత్మను, అనే ఈ విశేషతలు సంతోషాన్ని ఇస్తాయి. ఇవి ఆలోచించటంలేదు. కేవలం బిందువుని, జ్యోతిని, శాంతి స్వరూపాన్ని ఇలా ఆలోచిస్తూ

Created by Universal Document Converter

ఉంటే శూన్యంలోకి వెళ్ళిపోతున్నారు.అందువలనే తల బరువు అయిపోతుంది. అదేవిధంగా స్వయం పట్ల మరియు ఇతరాత్మల పట్ల పరివర్తన యొక్క ధృఢసంకల్పం ద్వారా లేదా స్వయం పట్ల, ఇతరాత్మల పట్ల శుభ, శ్రేష్ఠసంకల్పం చేయటం ద్వారా లేదా విశేషత యొక్క స్వరూపం సదా ప్రత్యక్షరూపంలో ఉంచుకుంటే పరివర్తన అయిపోతారు.

వీరు ఇంతే, వీరు ఇలానే ఉంటారు, వీరు ఇలానే చేస్తారు ఇలాంటి సంకల్పాలు వస్తున్నాయి కానీ వీటికి బదులు ఈ విశేషత ద్వారా వీరు ఇటువంటి విశేషమైనవారు అని ఆలోచించండి. ఎలా అయితే బలహీనత గురించి ఇలా, అలా అంటున్నారు కదా అలాగే శ్రేష్ఠత మరియు విశేషత గురంచి కూడా ఇలా, అలా అనండి.ఇలా విశేషతను ఎదురుగా తెచ్చుకోండి. స్మృతిని, స్వరూపాన్ని, వృత్తిని, దృష్టిని పరివర్తనలోకి తీసుకురండి. ఈ రూపంతో స్వయాన్ని కూడా చూసుకోండి మరియు ఇతరులను కూడా చూడండి. దీనినే స్థానాన్ని ఖాళీగా ఉంచకుండా నింపటం అని అంటారు. ఈ విధితో కాల్చే హోలీ జరుపుకోండి. స్వయం పట్ల అయినా లేదా ఇతరుల పట్ల అయినా చూసారా, నేను చెప్పాను కదా వీరు మారేవారు కాదు అని ఇలా ఎప్పుడు ఆలోచించకండి. కానీ ఆ సమయంలో మిమ్మల్ని మీరు అడగండి, నేను ఏమి మారాను? అని. స్వ పరివర్తనయే ఇతరుల పరివర్తన కూడా తీసుకువస్తుంది. ప్రతి ఒక్కరు మొదట నేను మారి ఉదాహరణగా అవ్వాలి అని ఆలోచించండి. దీనినే కాల్చే హోలీ అంటారు. కాల్చకుండా హోలీ జరుపుకోరు.. మొదట కాల్చాల్సి ఉంటుంది. ఎందుకంటే ఎప్పుడైతే కాల్చేసారో అప్పుడు స్వచ్ఛంగా అయిపోయారు శ్రేష్ఠ పవిత్రంగా అయిపోయారు. కనుక అటువంటి ఆత్మకు స్వతహాగానే బాబా సాంగత్యమనే రంగు సదా అంటుకునే ఉంటుంది. సదా అటువంటి ఆత్మ బాబాతో మరియు సర్వాత్మలతో మంగళ కలయిక అంటే కళ్యాణకారి శ్రేష్ఠ, శుభ కలయిక జరుపకుంటూనే ఉంటుంది. అర్ధమైందా!

ఈవిధమైన హోలీ జరుపుకున్నారు కదా! ఎక్కడ ఉత్సాహ,ఉల్లాసాల ఉంటాయో అక్కడ ప్రతి ఘడియ ఉత్సవమే. సంతోషంతో బాగా జరుపుకోండి,ఆడుకోండి, తినండి, మజా చేసుకోండి కానీ సదా పవిత్రంగా అయ్యి కలయిక జరుపుకుంటూ ఉండండి.

సదా ప్రతి సెకను బాబా ద్వారా వరదానాల యొక్క శుభాకాంక్షలు తీసుకునేవారికి, సదా ప్రతి బ్రాహ్మణాత్మ ద్వారా శుభభావన యొక్క శుభాకాంక్షలు తీసుకునేవారికి, సదా అతి శ్రేష్ఠపావనాత్మలకు, సదా సాంగత్యమనే రంగులో రంగరించబడి ఉన్న ఆత్మలకు సదా బాబాతో కలయిక జరుపుకునే ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter